ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.04.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే ప్రక్రియ చేపట్టేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది.
2. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా రోడ్ షో నిర్వహిస్తున్నారు.
3. మన మోది గ్యారంటీ పేరుతో రూపొందించిన బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టో తెలుగు ప్రతిని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఈ రోజు విడుదల చేశారు.
4. తెలంగాణ ఇంటర్మీడియెట్ ఫలితాలు ఈ నెల 24న ప్రకటిస్తారు.

POSTAL BALLET

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ ప్రక్రియకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధం అవుతోంది. సాధారణ పోలింగ్ తేదీ కన్నా నాలుగు రోజుల ముందుగానే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల విధుల్లో భాగస్వాములయ్యే ఉద్యోగులు, కేంద్ర సర్వీసుల్లో పని చేసే సిబ్బంది, దివ్యాంగులు, 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం వెసులుబాటు ఇచ్చింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు రెండో దఫా శిక్షణ సందర్భంగా ఏర్పాటు చేసే ఫెసిలిటీ కేంద్రంలో ఓటు వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ను ఆయా జిల్లాల లోనూ, ఈవీఎం యంత్రాలపైన ఉంచే బ్యాలెట్ పత్రాలను హైదరాబాద్ లోనూ ముద్రించాలని అధికారులు నిర్ణయించారు. లోక్ సభ ఎన్నికలకు సుమారు 13 లక్షల పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ముద్రించాలని అధికారులు అంచనా వేస్తున్నారు. 85 సంవత్సరాలు దాటిన వారు రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 4 లక్షల 50 వేల మంది ఉన్నట్లు అంచనా. దివ్యాంగ ఓటర్లు సుమారు 5 లక్షల మంది నమోదయ్యారు. ఎన్నికల విధుల్లో సుమారు 2 లక్షల 60 వేల మంది ఉద్యోగులు భాగస్వాములు కానున్నారు. రాష్ట్రానికి చెందిన 15 వేల మందికిపైగా సిబ్బంది ఇతర రాష్ట్రాల్లో విధులు నిర్వహిస్తున్నారు. వారికి రిజిస్టర్ పోస్టు ద్వారా పోస్టల్ బ్యాలెట్ పంపుతారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దివ్యాంగులు, వయోవృద్ధులు 12డీ దరఖాస్తు ఫారం నింపి రిటర్నింగ్ అధికారికి అందించాల్సి ఉంటుంది.

DESK

REVANTH REDDY

లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే మహబూబ్ నగర్, మహబూబాబాద్, మెదక్ అభ్యర్థుల తరఫున

ఎన్నికల ప్రచారం నిర్వహించిన రేవంత్ రెడ్డి ఈ రోజు  భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. అంబేద్కర్ చౌరస్తా కార్నర్ మీటింగ్ లో  మాట్లాడతారు. పార్లమెంట్ అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి భువనగిరి లోని హైదరాబాద్ చౌరస్తా నుండి వినాయక చౌరస్తా వరకు రోడ్ షోలో పాల్గొంటారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు రేవంత్ రెడ్డి పర్యటనలో పాల్గొంటారు.

STRINGER

BJP TELUGU MANIFESTO

మన మోది గ్యారంటీ పేరుతో రూపొందించిన బిజెపి మ్యానిఫెస్టో తెలుగు ప్రతిని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ తో కలిసి ఈ రోజు ఆవిష్కరించారు. మూడు కోట్ల ఇళ్లు, పైప్ లైన్ ద్వారా వంట గ్యాస్, 20 లక్షల రూపాయల ముద్రా రుణాలు, కనీస మద్దతు ధర సవరణ, ఉచిత రేషన్ మరో ఐదేళ్లు పొడిగింపు వంటి 14 కీలకమైన హామీలు ఈ మ్యానిఫెస్టోలో వున్నాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... అవకాశాలు లేని, అట్టడుగున వున్న యువత, మహిళలు, పేదలు, రైతుల అభ్యున్నతికి పార్టీ కృషి చేస్తోందన్నారు. దేశాన్ని చిరుధాన్యాల కేంద్రంగా చేస్తామని, పంట బీమా పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అందరికీ నాణ్యమైన విద్య, పేదలకు ఆరోగ్య సదుపాయాలు, పక్కా ఇళ్లు, మరో ఐదేళ్లు ఉచిత రేషన్ అందిస్తామన్నారు. బిజెపి మ్యానిఫెస్టో ప్రజల మ్యానిఫెస్టో అని అంటూ... మోది గ్యారంటీ అంటే, తప్పకుండా అమలు జరిగేదని కిషన్ రెడ్డి వివరించారు. 2047 నాటికి వికసిత్ భారత్ ను సాధించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పేపర్ లీకేజీలను నిరోధించేందుకు కఠినమైన చట్టాలను తీసుకువస్తామన్నారు. దేశాన్ని సేవల కేంద్రంగా చేస్తామన్నారు.

మ్యానిఫెస్టోను కొద్దిరోజుల కిందట పార్టీ అగ్రనేతలు ఢిల్లీలో ప్రకటించగా, దాని తెలుగు అనువాదాన్ని ఈరోజు విడుదల చేశారు. డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ... వికసిత్ భారత్ బిజెపి సంకల్ప పత్రంలో ప్రతిఫలిస్తోందని తెలిపారు. ప్రజలు ఇప్పటికే యుపిఏ ప్రభుత్వ పాలనను, వారి అవినీతిని చూశారని, కాంగ్రెస్ న్యాయపత్రం బ్రిటీష్ విధానాలకు ప్రతిరూపంగా వుందని చెప్పారు.

MSL

NOMINATION

రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. గత మూడు రోజుల్లో మొత్తం 164 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ రోజు ఆదివారం నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల సంఘం సెలవు ప్రకటించింది. తిరిగి రేపటి నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుంది. 26వ తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు 29వ తేదీతో ముగుస్తుంది.

DESK

BRS

బి.ఆర్.ఎస్ పార్టీ కూడా ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేస్తోన్నది. పార్టీ అధినేత చంద్రశేఖరరావు బుధవారం నుంచి రోడ్ షోలు చేపడతారు. ఇప్పటికే ఆయన కరీంనగర్, చేవెళ్ల, మెదక్ లలో బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఈ నెల 24న మిర్యాలగూడా నుంచి బస్ యాత్ర ప్రారంభిస్తారు. ఒక్కో నియోజకవర్గంలో బస్ యాత్రలో భాగంగా ఆయన మూడు, నాలుగు చోట్ల రోడ్ షోలు నిర్వహిస్తారు. మే 10వ తేదీన సిద్ధిపేటలో బస్ యాత్ర ముగుస్తారు.

DESK

RESULTS

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలను ఈ నెల 24 వ తేదీన ప్రకటిస్తారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ ఫలితాలను విడుదల చేయనున్నట్టు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. మొదటి, రెండో సంవత్సర ఇంటర్ పరీక్ష ఫలితాలను అధికారులు ఒకేసారి విడుదల చేస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల ఎన్నికల సంఘం అనుమతి తోనే అధికారులు ఫలితాలను వెల్లడించనున్నారు. కాగా, పదవ తరగతి పరీక్షా ఫలితాలను ఈనెల 30న లేదా వచ్చే నెల 1న విడుదల చేస్తారు. పదవ తరగతి ప్రశ్న పత్రాల మూల్యాంకనం నిన్నటి తో పూర్తయింది.

DESK

KIRAN RIJUJU

కేంద్ర మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు కిరణ్ రిజిజు రేపు నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో బిజెపి అభ్యర్థుల పక్షాన ఎన్నికల ప్రచారం చేస్తారు. నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి చెప్పారు. మరో కేంద్రమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు పీయూష్ గోయల్ కూడా చేవెళ్ళ, జహీరాబాద్ లలో అభ్యర్థుల నామినేషన్ దాఖలకు ముందు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారని ప్రేమేందర్ రెడ్డి తెలిపారు.

MSL

FARMERS-HARISH RAO

వరి ధాన్యాన్ని తక్కువకు అమ్మవద్దని బి.ఆర్.ఎస్ నాయకుడు హరీష్ రావు రైతులకు కోరారు. సిద్ధిపేట నియోజకవర్గంలోని మెట్టుబండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన

ఈరోజు సందర్శించారు. కనీసు మద్దతు ధర కంటే తక్కువకు వడ్లు అమ్ముకోవద్దని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి ఆయన అదనపు కలెక్టర్ తో చర్చించి, తక్షణం కొనుగోలు చేపట్టాలని కోరారు. తాము తెచ్చిన ధాన్యం బస్తాలు గత 15 రోజులుగా కేంద్రంలో వున్నాయని రైతులు హరీష్ రావుకు ఫిర్యాదు చేశారు.

MSL

MRPS

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు ప్రధానమంత్రి నరేంద్రమోది హామీ ఇవ్వడం సంతోషకరమైన విషయమని MRPS జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చెప్పారు. మహబూబ్ నగర్ లో ఆయన ఈరోజు లోక్ సభ అభ్యర్ధి డి.కె.అరుణకు మద్దతుగా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మాదిగల రాజకీయ ప్రయోజనాలు బిజెపితోనే సాధ్యమన్నారు. మాదిగలకు రాష్ట్రంలో రెండు పార్లమెంట్ స్థానాలు కేటాయించిన ఏకైక పార్టీ బిజెపి అని పేర్కొన్నారు. డి.కె.అరుణ ఈ సందర్భంగా మాట్లాడుతూ... మరోసారి ప్రధానమంత్రి పదవిని చేపట్టిన తరువాత షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు మోది పరిష్కారం చూపగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

PTC

WARANGAL PADDY

వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 505 మంది రైతుల నుంచి 3 వేల 131 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. జిల్లాలో మొత్తం 207 కేంద్రాలుండగా, 188 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వర్షాలను దృష్టిలో వుంచుకొని కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో వుంచామని ఆమె తెలిపారు.

ఆలస్యం చేయకుండా ధాన్యాన్ని రైస్ మిల్లులకు చేర్చాలని కూడా అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏదైనా సమస్య వుంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 799 5050 785 కు ఫోన్ చేయాలని ఆమె రైతులకు సూచించారు.

PTC WGL

**<u>Warangal Paddy:</u>** In Warangal district 3,131 metric tonnes of paddy has been purchased from 505 farmers so far. District collector Pravinya said that out of 207 centres in the district paddy purchases were begun in 188 centres. She also said that adequate tarpaulins have been made available at all the centres in view of untimely rains. Collector directed the officials to move the purchased paddy to the rice mills without any delay. She also said that farmers may contact the control room no. 7995050785 if there are any issues at the procurement centres. PTC WGL---7

**<u>BRS</u>**: The BRS is also intensifying the election campaign party chief K. Chandrashekar will start his road shows from Wednesday. KCR has already addressed public meetings in Karimnagar, Chevella and Medak and will undertake a Bus yatra from Miyalaguda on 24th of this month. Chandrashekar Rao will hold roadshows at 3 to 4 places in each constituency during his bus yatra. The Bus yatra will conclude in Siddipet on May 10th. DESK---6

**<u>POSTAL BALLET:</u>** The State Election Commission is gearing up for the postal ballot voting process in the run-up in the Loksabha elections. It has decided to complete the postal ballot process before 4 days to the normal polling date. The Election commission has allowed employees engaged in the election duties, staff working in the central services, differently abled persons and senior citizens above the age of 85 years to exercise their franchise through postal ballot. The Authorities have decided to print the postal ballot paper in respective districts and the ballot papers for EVM’s in Hyderabad. Officials estimate that around 13 lakhs postal ballot papers will be printed for Loksabha election. There are currently around 4.50 lakh people in the state who are above the age of 85 years. Around 5 lakh different voters are registered. Around 2.60 lakh employees will be involved in election duties, more that 15 thousand personnel from the state are on duty in other states. A Postal ballot will be sent to them through a registered post. For Postal ballot differently abled and senior citizens will